# కాఫీ హోటేలు ప్రాంతీయము



కవికొండల వేంకటరావు

డెల్టాపిల్ల కొత్తగా మన్యాని క్కాపరానికి వెళ్లినప్పుడు అత్తవారింట పెత్తనంచేసే ముసలవ్వ "సావిట్లో అండెం వుంది, ఇలా తీసుకురావే" అందిట. అండెం అంటే అర్థంతెలీక ఆ కొత్తకోడలు దండెంకేసి ఊరికే చూసిందట. "ఏమిటే అలా చూస్తావు ఆకాశంకేసి? నీ కాళ్లముందు కినపడ్డంలే?" అని మొగుడు సూచిస్తే "ఇదా! గోని సంచీవా!" అని తెచ్చియిచ్చిందిట.

ప్రాంతీయంగాక పోయినా మరో వినోదగాధకూడా వినాలసిందే. అది యిది ఓ కొత్తగా కాపరానికి వచ్చిన కోడల్ని అత్తగారు చెరువుకెడుతూ "చూడే! పొయి మీద వంకాయ కూరుడుకుతోంది. పిండేసి దింపెయి" అని వెళ్లిపోయిందిట. అత్తగారు వచ్చేసరికి కోడలు ఉడికిన వంకాయముక్కలు చక్కగా నీరుపిండి ఆకులో ఆరబెట్టి వుంచిందట. అత్తగారువచ్చి యిదేంవేంటే అని నోరు నొక్కుకునేసరికి "పిండెయ్యమన్నారు కదూ" అని కోడలు పళ్లికిలించిందంట.

మూడో సందర్భమంటే చిత్రంగా వుంటుంది చదివి చూడండి.

విజయనగర ప్రాంతంలో డిప్యూటీ కలక్టరుగా రాకా యన వుండేవారట. ఆయన కొత్తగా రాజమండ్రీ ప్రాంతపు వంట బ్రాహ్మణ్ణి కుదుర్చుకుని, కూడా కమానును తీసుకెళ్లాట్ట. తీసుకువెడితే అక్కడికో అతిధికూడా ఆడి ప్యూటీ కలక్టరుగారికి రాత్రికితయారయ్యాట్ట. మరీ డిప్యూటీ "కలక్టరుగారు తన వంటబ్రాహ్మడితో ఏమోయీ! అతిథి కూడా వున్నాడు చూడు. అరటికాయకూర లావుగా పుల్లా బెల్లంపెట్టి చెయ్యి" అని వెళ్లిపోయినాట్ట. రాత్రి భోజనం దగ్గఅకు ఇద్దరూ వెళ్లిపోయి వచ్చిచూస్తే అరటి కాయ ముక్కలకు చీపురుపుల్లలు గుచ్చి బాగా బెల్లం అంటించి వడ్డించి వున్నాయి. "ఏమిటయ్యా! ఇది?" అంటే "మఱింతకంటె లావుపుల్లలు దొరకలే" దన్నాట్ట వెఱ్ఱిబ్రాహ్మడు.

ఈ వినోదాలయొక్క క్లైమాక్సు ఇంకావుంది. అప్పుడే సమాప్తం కాలేదు కాసుకోండి పాఠకులు!

ఆ వెళ్లడం వెళ్లడం కాఫీహోటేల్కు వెళ్లేను. వాడు - ఆ కాఫీహోటల్లో వడ్డించె బోయ్‌గాడు - "ఏముందీ" అంటే ఒక్క చదివాడు, వలిపితే పిసరంతయ్యే [illegible]

ఢగ్గఉన్నించి, ఇప్పితే బళ్ళంతా ఆచరించుకొనే మైసూరు దోసెదాకా విన్నంతలో గబుక్కున పట్టుబడ్డ కొత్తపేరు "సూరత్ గారి ?". "అది పట్టుకురా ఆ సూరత్ గారి" అన్నాను. పట్టుకొచ్చి పళ్లెంతో పెట్టాడు "ఇదీహాట్టా? స్వీట్టా?" అన్నాను. "స్వీటన్నాడు" నీ మొహం - గారి అంటే స్వీట్ పట్టుకొచ్చావేంటి చకలమ్మ ?" అన్నాను. సూరత్ గారి స్వీటేనంటాడు వాడు. కాదు హాట్ గారి కావాలంటాను నేను. ఏలాగైతేం కొంతతర్జన భర్జనం అయిం తరవాత ఆస్వీట్ తీసివేసి, మామోలుగారి ఉల్లిపాయ వేసింది, ప్రణయి నాప్రణయనీ కలహపు మోము లాంటిది - అంటె వేగిన పచ్చిమిరపకాయ తుత్తునుకలు తొంగిచూచేగారి అన్నమాట - దాన్నే కొందఱు "నగు మోము" అంటారు - వేడి వేడిది తెచ్చిపెట్టాడు.

అమ్మయ్య ! ఇప్పటికి కృష్ణా గోదావరీ మధ్యదేశే పడ్డాం అని ఊటలూరుతూ బక్షించేను.

నా అజ్ఞానం ఉబలాటం చూచి, పక్కనే కాఫీ హోటల్ సహపంక్తిని కూర్చునివున్న పదరిబ్బాయో యెనిమిది తొమ్మిదేళ్ల పిల్లకాయకూడా పకపకా నవ్వడమే ! - తాను సూరత్ వెళ్లొచ్చినట్టు నేను వెళ్లిరానట్టు- తానేమో కాఫీహోటల్లో మితంగా పుచ్చుకునేటట్టు, నేనేమో అమితంగా పుచ్చుకుంటూన్నట్టు.

---


## చిరకాలమునుండి బాధించుచున్న మూత్ర వ్యాధులకును శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

## గోనో కిల్లర్ (రిజిష్టరుబడ)

కృత్రిమములు చూచి మోస పోకుడు. "కోడి" మార్కు అందు సీల్ గమనింపుడు.

ఈ ఔషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనులవలనను, వాక్సినులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గోనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కుయేండ్లనుండి యున్నను లేక క్రొత్తగా కలిగినను ఏరకము శగసంకటమైనను మఱెట్టి మూత్రవ్యాధులనైనను స్త్రీలకైనను పురుషులకైనను గోనోకిల్లరు తప్పక కుదుర్చును. మూత్రము ఝురీగా వెడలును. మూత్రము పోవుచున్నప్పుడు కలుగు మంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. శగవ్యాధి (గోనోకోకసు) వలన మూత్రము బొట్లుగా పడుట, మేహరోగము వలన మూత్రద్వారము నుండి పోవు తెలుపు, మూత్రద్వారముయొక్క వాపు, మూత్రద్వారముయొక్క చుట్టువుండు పోకయొక్క వాపు, మూత్రాశయము యొక్క వాపు లేక మూత్రతిత్తియొక్క వాపు, నరముల జబ్బు మున్నగు వ్యాధులన్నియును స్త్రీలకున్ను పురుషులకును గూడ గోనోకిల్లరువలన కుదురును. వీర్యము (సెమను) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవి గూడ దీనివలన కుదురును. ఖరీదు 50 మాత్రలుగల సీసా రూ. 3-0-0. కృత్రిమములు చూచి భ్రమజెందవలదు. మాపుంజు మార్కు గమనింపుడు. వి. పి. చార్జి ప్రత్యేకము.

అడ్రెసు :—డాక్టరు డి. యన్. జస్సాని, గిర్ గాను వెనుక రోడ్డు, బొంబాయి 4

*Sole Manufacturer*

Dr. D. N. JASANI, Girgaum Back Road, Bombay 4